# వైఎస్ఆర్-అన్నమయ్య





తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 23 ఆగష్టు 2025


## పోలీస్ స్టేషన్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

బద్వేలు ,ఆగస్టు 22, ప్రభాతవార్త

బద్వేలు నియోజకవర్గంలోని బి. కోడూరు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం కడప జిల్లా ఎస్పీ , ఈ జి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్థల పరిశీలన అనంతరం మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ క్రైమ్ రిపోర్టర్ గురించి అడిగి తెలుసుకుని ప్రజలకు సేవలందించడంలో పోలీస్ యంత్రాంగం పనిచేయాలని ఆయన సూచించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టిసారించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డి ఎస్పి రాజేంద్రప్రసాద్, బి.కోడూరు ఎస్ఐ వెంకట సురేష్,మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

చాపాడు, ఆగస్టు 22. ప్రభాతవార్త :

పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా పోలీసు యంత్రాంగాధికారి, ఈ. జి. అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన చాపాడు పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉమెన్ హెల్ప్ డెస్క్ పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పెం డింగ్ కేసులను త్వరగా పరిష్కరించడంతో పాటు రికార్డులను అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు బ్లాక్ స్పాట్ గుర్తించాలని సూచించారు. పాత నేరస్తులను అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు పోలీసులకు వృత్తిపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపాడు ఎస్సై చిన్న పెద్దయ్య, ఏఎస్ఐ నరసింహులు, అహమ్మద్ భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

కడప కలెక్టరేట్ , ఆగస్టు22: ప్రభాతవార్త

జిల్లాలో కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రైవేట్ ఫర్టిలైజర్స్ డీలర్స్ ను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్లోని బోర్డు హాల్లో వ్యవసాయ అధికారులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ప్రైవేట్ ఫర్టిలైజర్స్ డీలర్స్ లతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ ఫర్టిలైజర్స్ వ్యాపారులు కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలోని దాదాపు 430 ప్రైవేట్ ఫర్టిలైజర్స్ షాపుల వద్ద యూరియా ఎరువుల ఎమ్మార్పీ రేట్ల తో కూడిన బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఎరువులకోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, జిల్లావ్యాప్తంగా యూరియా ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3700 యూరియా అందుబాటులో ఉందని గతంతో పోలిస్తే 20 అధిక నిలువలు ఉన్నాయని తెలిపారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్మార్కెట్లో విక్రయిస్తే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. వ్యాపారులు ఎం ఆర్ పి ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రేపటి నుండి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రైవేట్ ఫర్టిలైజర్స్ వ్యాపారులు యూరియాతోపాటు నానో కాంప్లెక్స్ ఎరువులు వంటి వాటిని జత చేసి విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులకు సరిపోయే యూరియా ఎరువులు అందు



బాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అక్రమంగా యూరియాను వినియోగిస్తున్నా, అధిక ధరలకు విక్రయిస్తున్నా, సంబంధిత సమాచారం కోసం జిల్లా వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు... కంట్రోల్ రూమ్ నెంబర్లు : 8331057300, 9491940106, 8919081933ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ చంద్ర నాయక్, జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రైవేట్ ఫర్టిలైజర్స్ డీలర్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు కృషి

**జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ దిశా నిర్దేశం..**

కడప కలెక్టరేట్ , ఆగస్టు22: ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, జిల్లా వృద్ధి రేటు 15 శాతానికి పెంచేందుకు అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో స్వర్ణాంధ్ర విజన్ 2047 లో బాగంగా వివిధ శాఖలు నిర్దేశించిన లక్ష్యాల పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర2047 విజన్ సాకారానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లోనూ వృద్ధి రేటు 15 శాతం సాధించేందుకు లక్ష్యం మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా ఉద్యాన, వ్యవసాయ, పరిశ్రమలు రంగాల్లో పురోగతి సాధించాలన్నారు . జిల్లాలో ఉత్పాదకతను పెంచేందుకు వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర ఆన్లైన్ పోర్టల్ లో వివిధ శాఖల నమోదు చేసిన లక్ష్యాలను శాఖల వారిగా పరిశీలించారు. 202425 సంవత్సరానికి సంబంధించి జిల్లా, మండలాల వారిగా నెల, నాలుగు నెలలు, సంవత్సరానికి సాధించిన లక్ష్యాలను, 2025 26 సంవత్సరానికి సంబంధించి జిల్లా, మండలాల వారిగా నెల, నాలుగు నెలలు, సంవత్సరానికి టార్గెట్స్ లను పరిశీలించి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండల స్థాయిలో లక్ష్యాలు టార్గెట్లను పెండింగ్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రానున్న ఐదేళ్లలో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని అధికారులకు సూచించారు. పర్యాటక శాఖ, పశుసంవర్ధక శాఖ, సెరికల్చర్, వైద్య ఆరోగ్యశాఖ, మార్కెటింగ్, ఆయుష్, ఇరిగేషన్, పరిశ్రమలు, పంచాయితీ రాజ్ వివిధ శాఖలు సూచికల ఆధారంగా సాధించిన లక్ష్యాలను, రాబోవు సంవత్సరానికి టార్గెట్లపై అధికారులతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. జిల్లా అధికారులు యాక్షన్ ప్లాన్ కనుగుణంగా లక్ష్యాల సాధనకు ఏ విధంగా కృషి చేస్తున్నారన్న అంశాలపై జాయింట్ కలెక్టర్ రివ్యూ చేశారుఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్యా, పరిశ్రమల శాఖ జి ఎం చాంద్బాషా, ఐసిడిఎస్ అధికారిని రమాదేవి, పశుసంవర్ధక శాఖ జేడీ శారదమ్మ, పర్యాటక శాఖ అధికారి సురేష్, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





హాజరైన విద్యార్థులు, మాట్లాడు తున్న ప్రొబెషనరీ ఎస్ ఐ అనీల్ కుమార్

పులివెందుల, ఆగస్ట్ 22, ప్రభాత వార్త:

మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల పట్ల బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రొబెషనరీ ఎస్ఐ అనీల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పులివెందుల పట్టణం అహోబిలాపురం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మాదక ద్రవ్యాల నివారణ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ ఐ అనీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో యుక్త వయసులో మద్యపానం, ధూమ్రపానం లతో పాటు గంజాయి, గుట్కా, పాన్ లాంటి మత్తు బారిన పడుతూ ఉజ్వల భవిష్యత్ కలిగిన యువత క్రమశిక్షణ, విచక్షణ మరచి నేరాలకు పాల్పడుతున్నారని అలాగే బాలికలు, మహిళలు వయసుతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమాలకు బానిస కావడం సైబర్ నేరస్థుల చేతిలో చిక్కుకుని అసాంఘిక కార్యకలాపాలకు, మానవ అక్రమ రవాణాలకు గురి అవుతున్నారని కావున ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక మాధ్యమాల పై పలు సూచనలు అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలు వాడకం మొదట్లో హీరోయిజం తో మొదలు అయి ఆరోగ్యం దెబ్బ తినడం, కుటుంబ సభ్యులకు భారంగా మారడం, ఆర్థికంగా బలహీనం కావడంతో పాటు సమాజం లో పూర్తి గౌరవాన్ని కోల్పోయి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండవలసిన కొంతమంది యువత చరిత్ర హీనులు గా మిగిలి పోతున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరు ఉన్నత ఆశయాలతో ఉత్తమ పౌరులు గా దేశానికి వెన్నెముకల తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటికోసం పరుగులు

: అలమటిస్తున్న పశువులు : 5 రోజులుగా పట్టంలో నీటి కష్టాలు



బద్వేలు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

పట్టనంలో గత 5 రోజులుగా నీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నీటికోసం ప్రజలు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడితే జంతువులు అలమటిస్తున్నాయి. ఎటుచూసినా నీటి కష్టాలు ఏర్పడడంతో ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజులుగా తొట్టిగారిపల్లె వద్ద బ్రహ్మంసాగర్ నుంచి బద్వేలుకు వచ్చే మెయిన్ పైపులైన్ మరమ్మతుల కారణంగా రెండు రోజుల నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరమ్మతులు జరిగిన వెంటనే హైవే పనులు చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పైపులైన్ డ్యామేజీ కావడంతో మరమ్మతులు చేయలేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అనేకమార్లు పైపులైన్ డ్యామేజీ వచ్చినా హైవే నిర్మాణం చేపట్లే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ మధ్యకాలంలో అలాంటి సమస్య లేకపోయినా ఇప్పుడు మళ్లీ అలాంటి సమస్యే పునరావృతమవుతుంది. పైపులైన్ పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన డ్యామేజీ జరుగుతోంది. దీంతో పైపులైన్లు లీక్ అవుతుండడంతో మరమ్మతుల కారణంగా పట్టణంలో నీటి కష్టాలుఎదురవుతున్నాయి. రోజు మార్చి రోజు నీరు సరఫరా చేస్తేనే అంతంత మాత్రంగా ఉన్న నీటి అవసరాలు గత ఐదురోజులుగా నీటిసరఫరా లేకపోతే ఎలా ఉంటుందో ఊహించడమే కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా కోటవీధి, మిద్దెలవారిపాళెం, అబ్బరాతి వీధి, అగ్రహారం, మంగళవీధి, మడకలవారిపల్లె ,వల్లెలవారిపల్లె ప్రాంతాలలో పవువులు ఎక్కువగా ఉన్న కారణంగా వాటికి నీటి అవసరాలు తీర్చలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పశువులు అలమటిస్తున్నాయి. మనుషులకే నీరు లేక ఇబ్బంది పడుతుంటే ఇక పశువుల పరిస్తితి ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వేగంగా మరమ్మతులు చేపట్టి నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ప్రభుత్వ అధికారులు..

సుండుపల్లె, జూలై 22, ప్రభాతవార్త:



బాల్య వివాహము జరుగుతుందని 1098 కి ఫిర్యాదు రాగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం క్రాస్ నందు షేక్ ఖాదరవల్లి కుమార్తె వయసు 16 సంవత్సరములు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదు వుతున్నదని, అమ్మాయికి రాయవరం గ్రా మానికి చెందిన షేక్ సుహేల్ వయసు 26 సంవత్సరాలు వీరి ఇరువురికి వివాహం వచ్చే ఆదివారం జరుగుతుందని మాట్లాడుకుంటున్నారని తెలియడంతో డిసిపియు పి ఓ ఐ సి రామలక్ష్మి తెలియజేశారు. ఎస్సై ముత్యాల శ్రీనివాసులు, కానిస్టేబుల్ నరసింహులు, నాగేంద్ర, లీగల్ అడ్వైజర్ కైరున్, అంగన్వాడి సూపర్వైజర్ సుశీల, శైలజ, పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్, మహిళా పోలీస్ అనిత, రెడ్డమ్మ ఓబులమ్మ, సమత ఎన్జీవో ప్రతినిధి వెంకటయ్య అందరూ కలిసి అమ్మాయి తల్లిదండ్రులకు బంధువులకు బాల్య వివాహం చేయడం నేరమని బాల్య వివాహం చేసిన వారు అందుకు సహకరించిన వారు చట్టరీత్యా నేరస్థులవుతారని బాలికకు 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరము ఉండాలని బాల్య వివాహ నిరోధక చట్టం 2006 సెక్షన్ (1) ప్రకారము నేరస్థులవుతారని బాల్య వివాహం చేసినట్లయితే చేసిన వారికి అందుకు సహకరించిన వారికి రెండు సంవత్సరములు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బాలిక వాళ్ల తల్లిదండ్రులకు బాల్యవాహం చేయడం వలన కలిగే ఇబ్బందులను వారి కలిగే సంతానము బలహీనంగా పుట్టడం అంగవికలుగా పుట్టడం సంసార బాధలు తెలియకపోవడం ఎన్నో విషయాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. బాలిక తల్లిదండ్రుల నుంచి 18 సంవత్సరాలు దాటేవరకు నా కుమార్తెకు వివాహం చేయమని వారి దగ్గర రాతపూర్వకంగా స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది.

## గండి అంజన్న భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలి

వేంపల్లె ఆగష్టు 22:(ప్రభాత వార్త)



రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో నిర్వహించే శ్రావణమాసం ఉత్సవాలలో భాగంగా 5 వ శ్రావణ శనివారం కావడంతో వచ్చే వేలాదిమంది భక్తులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ తెలిపారు. భక్తుల అధిక రద్దీ దృష్ట్యా చిన్న పిల్లల విషయంలో తల్లి దండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గండిక్షేత్రం లో జరుగు శ్రావణమాస ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. గండిక్షేత్రం కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చివరి శనివారం కావడంతో దాదాపు 50,000 మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. భక్తులకు పలు సేవలు అందించేందుకు పాలకమండలి సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు , పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అధిక రద్దీ దృష్ట్యా అంజన్న భక్తులు వేకువ జామునే గండిక్షేత్రం కు చేరుకుని ఆంజనేయ స్వామి ని దర్శించుకోవాలని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంటుందని చిన్న పిల్లలు, వృద్ధులు తెల్లవారుజామునే గండిక్షేత్రం చేరుకుని ఆంజనేయ స్వామి ని దర్శించుకోవాలని అన్నారు. గండి దేవస్థానం నిత్యాన్నదాన పథకం ద్వారా వేలాది మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## అధిష్టానం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తా

**రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు**

రాజంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా అధిష్టానం ప్రకటించిన చమర్తి జగన్మోహన్ రాజుకు మొదటిసారి నియోజకవర్గ పర్యటనలో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. సిద్దోటం మండలంలో ఆంజనేయస్వామి ఆలయంలో మొదట పూజలు నిర్వహించిన జగన్మోహన్ రాజుకు భాకరాపేట, మాధవరం 1,కొత్త మాధవరం ఒంటిమిట్ట ,మంటపంపల్లె ,నందలూరు ,బోయినపల్లి, రాజంపేటలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలలతో, శాలువాలతో, మహిళలు హారతులతో అపూర్వసాగతం పలికారు. ఒంటిమిట్ట, రాజంపేటలో ఆయన అనుచరులు క్రేన్లతో పెద్ద ఎత్తున గజమాలలు వేసి తమ ప్రేమను చాటారు. నందలూరులో ఎద్దుల విజయసాగర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు. బోయినపల్లిలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ నేత కొండూరు శరత్ కుమార్ రాజు నేతృతంలో వందలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రాజుకు స్వాగతం పలికారు. ఇక్కడ నుంచి ర్యాలీగా జాతీయ రహదారులు పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహం వద్దకు చేరుకొని గజమాలను వేసి జగన్మోహన్రాజు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణంలో ప్రారంభమైన ర్యాలీలో కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి, పార్టీ యువనేత దొంతం శివప్రసాద్, ఊట్కూరు సర్పంచ్ మన్నేరు లక్ష్మీనారాయ్యణ కరెంటు గజమాలను జగన్మోహన్ రాజుకు వేశారు. అక్కడి నుంచి ర్యాలీగా పార్టీ కార్యాలయం వద్దకు జగన్మోహన్ రాజు చేరుకున్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ ,పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య,సీనియర్ నేతలు డాక్టర్ సి సుధాకర్, పొందూరు కొండయ్య నాయుడు, గుడారు సుబ్రహ్మణ్యం, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, లీగల్ సెల్ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు టి. లక్ష్మీనారాయణ, సీనియర్ నేత టి.సంజీవరావు, రాము యాదవ్, సుబ్రహ్మణ్యం నాయుడు , నియోజకవర్గంలోని వివిధ మండలానికి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి జగన్మోహన్రాజు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర యువసారథి నారా లోకేష్ తనపై నమ్మకంతో రాజంపేట అసెంబ్లీ బాధ్యతలు అప్పగించారని, ఈ బాధ్యతను అంకితభావంతో, చిత్తశుద్ధితో పార్టీ కోసం పని చేస్తానన్నారు.

### రాయచోటి లో ఘన స్వాగతం

టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా ప్రకటించిన నేపథ్యంలో మొదటిసారి రాయచోటిలోని ఆయన ఇంటికి వచ్చిన సందర్భంగా స్థానిక శివాలయం వద్ద జగన్మోహన్ రాజుకు స్థానిక నేతలు, రాజు విద్యా సంస్థల సిబ్బంది ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. రాయచోటి లో జగన్ రాజు ఇంటి వద్ద కోలాహలం కనిపించింది. విద్యాసంస్థల్లో రాజు విద్యాసంస్థలను నెంబర్ వన్ గా ఎలా నిలిపారో, రాజంపేట ఇన్చార్జిగా ఆ నియోజకవర్గాన్ని కూడా రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచేలా పనిచేస్తారని, ఈ అవకాశాన్ని కల్పించిన టిడిపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉద్వేగంగా మాట్లాడారు.

## 1.7 కోట్లతో మండలంలో సిసి రోడ్లకు భూమి పూజ

పెద్దమండెం ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలో 1.7 కోట్లతో సీసీ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. మండలంలోని వెలిగిల్లో బండమీదపల్లె సిద్ధవరం శివపురం మందల వాండ్ల పల్లె పాపేపల్లె పెద్దమండెంలలో సిసి రోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బీటెక్ సుమన్ ఎంపీడీవో శ్రీధర్ వీఆర్ఏఈ శాబానా లు పెద్దమండెం బస్టాండ్ నుండి చర్చి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నుండి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్గా అమలు చేసిందని అన్నారు బాబు షూరిటీ అంటే అమలు గ్యారెంటీ అని అన్నారు గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే తాండవం ఆడాయని అన్నారు కోటల ప్రభుత్వం వచ్చాక అన్ని పనులను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతుంటే ఇది ఓర్చుకోవాలని జగన్ సైకో బ్యాచ్ అందుకు విరుద్ధంగా దుష్ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతుందని అన్నారు . వైసిపి అరాచక పాలనకు ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని దుష్ప్రచారాలు మానాలని హితవు పలకాలని అన్నారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎంతో నష్టపోయారని అభివృద్ధికి నోచుకోలేక ఇబ్బందులు పడ్డారని అన్నారు ఇకనైనా ప్రజలకు చేరువుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చంద్రారెడ్డి గల్లా నారాయణ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలి

**వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి**

బద్వేల్ అర్బన్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త :

శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ తులసి వసుంధర,ట్రెజరర్ ఉరిమి పద్మావతి లఆధ్వర్యంలో పోరుమామిళ్ల రోడ్డులోని మహాలక్ష్మి దేవి అమ్మవారికి ఒడి బియ్యం వల్లింపు కార్యక్రమాన్ని వైభ్నవగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం కొలిశెట్టి వాహిని దేవి, మాలేపాటి రూపా దేవి, పైడిమర్రి సుమతి, సముద్రాల సరస్వతి, ద్నొతంశెట్టి శిరీష, పబ్బతి శ్రీదేవి, కుటుంబసభ్యుల చేతుల మీదుగా మహాలక్ష్మి దేవి అమ్మవారికి ఒడిబియ్యం వల్లింప కార్యక్రమాన్ని పలువురు మహిళల చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు, ఈ సందర్భంగా వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా మహాలక్ష్మి దేవి అమ్మవారికి మాసంలో ప్రతిరోజు పలువురు చేతుల మీదుగా ఒడి బియ్యం వల్లింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు, ప్రజలందరికీ మహాలక్ష్మి దేవి అనుగ్రహంతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికీ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పబ్బతి చక్రపాణి కొలిశెట్టి సుబ్బారావు పబ్బతి వాసవి తోపాటు పలువురు పాల్గొన్నారు



## జిల్లా కోర్టు ఇన్చార్జి జిపిగా ఆదినారాయణ నియామకం

కడప, ఆగస్టు 22 ప్రభాతవార్త



జిల్లా జిల్లా కోర్టు ఇంచార్జ్ గవర్నమెంట్ లీడర్ గా, సిద్ధవటం ఏజీపీ ఆదినారాయణరావును తాత్కాలికగా గవర్నమెంట్ ప్రియుడిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న జిపి జిపిని తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు దారి చేయడంతో ఆయన స్థానంలో సిద్దోటం ఏజీపీగా పనిచేస్తున్న ఆదినారాయణరావును తాత్కాలికంగా జిల్లా కోర్టు గవర్నమెంట్ లీడర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈయన గత పది సంవత్సరాలుగా న్యాయవాద వృత్తితో పని చేస్తూ, అలాగే తెలుగుదేశం పార్టీలో న్యాయవిభాగంలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఉండటంతో ఈయనను జిల్లా కోర్టు తాత్కాలికంగా గవర్నమెంట్ న్యాయవాదిగా నియమించడం జరిగింది ఈ నియమాకానికి కృషి చేసిన ప్రతి ఒక్క న్యాయ విభాగం న్యాయవాదులకు అలాగే ప్రజా ప్రతినిధులకు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయుడు



**రాజంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజంపేటకు చెందిన నాగోతు రమేష్ నాయుడును నియమించారు .ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న రమేష్ నాయుడుకు పార్టీలో పదోన్నతి కల్పించారు. పార్టీ విధుల్లో చురుగ్గా పాల్గొనడం, ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించడం, పార్టీ శ్రేణులతో తో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా ప్రధాన కార్యదర్శి పదవికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పనిచేసే పార్టీ పురోభివృద్ధికి పాటుపడుతున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక రమేష్ నాయుడును పలువురు పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు సంక్షేమానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే



**దువ్వూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ప్రాథమిక సహకార సంఘం సభ్యులు అందరూ కలిసి రైతు సంక్షేమానికి కృషి చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం దువ్వూరు వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అలాగే పంట రుణాలు ఇవ్వాలన్నారు. రైతు అభివృద్ధితో పాటు సహకార సంఘాన్ని కూడా అభివృద్ధి చేయాలన్నారు. పాలక వర్గం ఛైర్మెన్ గా పోలు రామ్మోహన్ రెడ్డి, సభ్యులుగా మార్తల వెంకటేశ్వర్ రెడ్డి, శివశంకర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఠ వెంకటసుబ్బయ్య, ఏఆర్ రాజేశ్వర్ రావ్, సీఈఓ రామ్మోహన్, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 9మంది జూదరులు అరెస్ట్

**దువ్వూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బుక్కాయ పల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి పొలాల వద్ద జూదం ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 21300రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు 9 మందిపై కేసు నమోదు చేసి త్వరలో వీరిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 1098 నంబరు పై అవగాహన

**బద్వేలు, ఆగస్టు 22 ప్రభాతవార్త :**



1098యాప్ ఆవశ్యకతపై గోపవరం మండలం సచివాలయం పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్ లోని పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెంబరు పిల్లకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెబరు అని 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. చదవాల్సిన వయసులో పని చేయించుకుంటే అలాగే 18 సంవత్సరాలలోపు అమ్మాయి 21 సంవత్సరాలలోపు అబ్బాయికి పెళ్లి చేస్తే అనాథ పిల్లలు, ఎవరైనా ఇబ్బందులకు గురవుతున్నా ఇటువంటి పిల్లల రక్షణ కోసం ఈ నెంబరు రక్షణ కవచం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మిదేవి, జిఎంఎస్కే సుమతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు గ్రామ వాసికి డాక్టరేట్ ప్రధానం

**రాజుపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని టంగుటూరు గ్రామ వాసి గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి పీహెచ్ డి డాక్టరేట్ ను అనంతపురం జేఎన్టీయూ ప్రధానం చేసింది. ఆయన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీపైన పిహెచ్ డి చేశారు. ఈ సందర్భంగా పలువురు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తన కుమారునికి డాక్టరేట్ వచ్చినందుకు ఆయన తల్లిదండ్రులు వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణమ్మ మరియు చిన్ననాటి మిత్రుడు ఏవో వెంకటకృష్ణారెడ్డిలు ఎంతో గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు..

**బ్రహ్మంగారిమఠం ఆగస్టు 22 ప్రభాతవార్త :**




మండలం లోని తొట్లపల్లి గ్రామ పంచాయితీ లోఆర్థిక నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోట్లపల్లి గ్రామ సర్పంచ్ రాయపరెడ్డి లక్ష్మీదేవి హాజరై ఆమె మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు, అలాగే సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్ మాట్లాడుతూ డిపాజిటర్లకు అవగాహన లేకపోవడంతో కోట్ల రూపాయలు డిపాజిటర్లు వదిలేసారని ఆయన తెలిపారు, హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్స్ కు గురైన వారికి 1930 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంది అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేము ఉండగా ఎవరు అనాధలు కాదు

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :**



స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నందు 70 సంవత్సరములు గల బొలిశెట్టి సుబ్బరాయుడు మరణించగా అతనికి ఎవరూ లేకపోవడంతో ఆశ్రమం వ్యవస్థాపకులు సుబ్బరాయుడు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావుని సంప్రదించగా వారు స్పందించి హిందూ స్మశాన వాటిక నందు హిందూ సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూతను అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ముని, నరేంద్ర, కృపాగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు , మైఖేల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌ను కలిసిన...

**ప్రొద్దుటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**



ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నల్లబోతుల కొండయ్య శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామ కోటేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసులను వ్యాపారంగా మలుచుకుంటున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న తంబళ్లపల్లి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరాంజనేయులు ఈటీఎఫ్ తరపున గతంలో చేసిన ఫిర్యాదు గురించి చర్చించారు. వీరాంజనేయులు వ్యవహారంపై త్వరితగతిన పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న డైరెక్టర్ ని కోరారు.

## విద్యార్థులు పారిశ్రామిక సందర్శన



తిరుపతిలో పారిశ్రామికను సందర్శించిన విద్యార్థులు

**కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మిట్స్ యూనివర్సిటికి చెందిన బిటెక్ ద్వితీయసంవత్సరం విద్యార్థులు తిరుపతిలోని నేషనల్ అట్మాస్పియారిక్ రీచర్చ్ ల్యాబరేటరీని సందర్శించారు. ఇందులో భాగంగా వాతావరణ శాస్త్రాలు, ఉపగ్రహ కమ్యూనికేషన్, వాతావరణ అంచణ, అంతరిక్ష సాంకేతిక అనువర్ధనాల్లో అత్యాధినిక పరిశోదనలపై విద్యార్థులకు విలువైన అధృష్టాలను తెలుసుకొన్నారు. ఈ పారిశ్రామిక బహిర్గతం విద్యార్థులకు అభ్యాసం, ఆచరణాత్మక అంతనాన్ని తగ్గించడానికి వీలు కల్పిస్తుంది. వాతావరణ పరిశోదన, అంతరిక్ష అధ్యాయనాల్లో ఉపయోగించే అదునాత సాంకేతికతను గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అధ్యాపక బృందం ఎం.శ్రీలక్ష్మి, ప్రీతి, గౌతంలు తెలిపారు. విద్యార్థులను పరిశోదన ఆవిష్కరణ సైన్స్ టెక్నాలజీ భవిష్యత్తు కేరీర్‌లను తీర్చి దిద్దేందుకు ఇదోక మంచి అవకాశం కలిగిందని వారు తెలిపారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విశ్వం విద్యాసంస్థల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వం ఇంజనీరింగ్‌కళాశాలలో బ్రహ్మకుమారీస్ సమాజ సేవా విభాగం, విశ్వం ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 60మంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గౌస్‌బాషా, డీన్ పబ్లిక్ ఇరిగేషన్ పూజారి అంజప్ప, విభాగాదిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారింటి



**రామసముద్రం ఆగస్ట్ 22ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నరసాపురం, రాగిమాకులపల్లె, కేసీ. పల్లె గ్రామాలలో శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారింటి కార్యక్రమాన్ని మండల వైసిపి అధ్యక్షులు కేశవరెడ్డి, స్టేట్ వైసీపీ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,కుసుమ కుమారి రమణా రెడ్డి, దొడ్డిపల్లె ఆనంద,ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిధులు గా నియోజకవర్గ ఇంచార్జి నిసార్ అహ్మద్ ఘన స్వాగతం పలికిన నరసాపురం గ్రామ వైసీపీ యువనాయకులు పూజారి మునిరెడ్డి,బిసి నాయకులు తిమ్మయ్య, సుబ్బిరెడ్డి,సిపి రమణ, చెంగప్ప, నారాయణ, వెంకటేష్ దేవరాజు, కృష్ణ నారాయణ, సిపి. వెంకటేష్,మునిరాజ పటాకీలు కాలుస్తూ పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వికలాంగులు, నిరుపేదల పింఛన్లు తొలగించి సి. ఎం చంద్రబాబు నాయుడు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని నిసార్ అహ్మద్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక మండల వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం పోస్టర్ల ను ఆవిష్కరించారు. వైసీపీ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని ప్రజలకు వివరించారు. మండలనాయకులు కేశవ రెడ్డి, ఎంపిపి కుసుమకుమారి,వైస్ ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తే నేటి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ అమలు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కేశవ రెడ్డి, వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న, ఎంపిపి కుసుమ కుమారి,కొండూరు కృష్ణారెడ్డి,వైస్ ఎంపిపి రమణా రెడ్డి,దొడ్డిపల్లె ఆనంద సుబ్బారెడ్డి,కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి,వైసీపీ మండల బిసి అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్, యూత్ కన్వీనర్ బాలాజీ సుబ్బిరెడ్డి సుజ్ఞానమూర్తి రాధారెడ్డి,సి. హెచ్ ప్రకాష్ పూజారి మునిరెడ్డి,సిపి రమణ, వెంకటేష్ నారాయణ, బి. నారాయణ మునివెంకటప్ప, దేవరాజు, మునిరాజా,తిప్పరాజు, శ్రీనివాసులు రెడ్డి ,కృష్ణప్ప ఎస్సి సెల్ శివ, మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు భాస్కర్,గొల్లపల్లె నాగరాజ, బి. నారాయణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు

**సిద్ధవటం ఆగస్టు22 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీడీవో సభా భవనంలో శుక్రవారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండలసర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో మండలంలోని బొగ్గుడి వారి పల్లి ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నే క నాపురం గ్రామంలోని డంపింగ్ యార్డ్ కు మాధవరం,1 గ్రామానికి చెందిన రైతు కంచ వేశారని మండల అధికారులు ఎందుకు తొలగింపు చర్యలు చేపట్టలేదు అంటూ సభ దృష్టికి తీసుకెళ్లారు డంపింగ్ యార్డ్ కట్టేటప్పుడు అధికారులు మార్కింగ్ ఎక్కడ ఇస్తున్నామో తెలీదా అంటూ అది ప్రభుత్వ స్థలమా లేక రైతుకు సంబంధించిన భూమి అంటూ ప్రశ్నించారు ప్రజలకు ఉపయోగపడే డంపింగ్ యార్డ్ చుట్టూ కంచ వేయడంపై అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినా కూడా సమస్య పరిష్కారం కాలేదని ప్రజా సమస్యల పరిష్కారం కానప్పుడు సర్వసభ్య సమావేశాలు ఎందుకు అంటూ ప్రశ్నించారు మాధవరం ఎంపీటీసీ శివయ్య మాట్లాడుతూ మాధవరం గ్రామంలోని పార్వతిపురం గంగమ్మ గుడి వద్ద ఉన్న మంచినీటి బోరు త్రాగునీరు ఏ ప్రాంతానికి వెళ్తున్నాయో తెలియదు అంటూ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు, నారపు రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మెరువ, మల్లేశ్వరి ఎంపీటీసీ సభ్యులు శివయ్య చంద్రశేఖర్ రెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించటమే నా ధ్యేయం

**మైదుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని అదే నా ధ్యేయమని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు దయాలిసిస్ సెంటర్, మార్చురీ మరియు పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటుకు సంబంధించి పరిశీలించటం జరిగింది.పేషెంట్స్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ వారికి ఎలాంటి వైద్యం అందిస్తున్నారు మరియు సిబ్బంది ఎలా చూసుకుంటున్నారో అడిగి తెలుసుకోవడమే కాకుండా పేషెంట్స్‌కి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు ఏర్పాటుకు వెంటనే కలెక్టర్ గారితో మాట్లాడి 20 లక్షల రూపాయలు శాంక్షన్ అవుతాయని తెలిపారు.అలాగే మంచి నీటి కొరకు వాటర్ ప్లాంట్ కావాలని అడిగిన వెంటనే, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ కింద శాంక్షన్ చేయిస్తానని హామీ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందిని అభినందించి, ప్రైవేట్ హాస్పిటల్ కు ధీటుగా పరిశుభ్రతను మెయింటేన్ చేస్తున్న సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏపీ రవీంద్ర, మిల్లుశీను, అన్నవరం సుధాకర్ రెడ్డి, తుపాకుల రమణ, బండి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు..



## ఓట్లపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేకపోవడం దురదృష్టకరం

**వేంపల్లె :ఆగస్టు:22:(ప్రభాత వార్త)**



గత కొన్ని నెలలుగా స్థానిక పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, దీనిపై అధికార టిడిపి నాయకులకు ఓట్లపై ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపై లేకపోవడం చాలా దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కుళాయమ్మ ని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలకు పోలింగ్ బూత్ లపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీ మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు. పారిశుధ్య సమస్యలను పట్టించుకునే నాథుడే లేరంటూ మండిపడ్డారు. పులివెందుల ఉప ఎన్నికల్లో ఓట్లకు ఖర్చు పెట్టిన వాటితో నియోజకవర్గంలోని మూడు మండలాల పంచాయతీల్లో అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ విషయాలపై ఎంపిడిఓని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేంపల్లె అభివృద్ధి కోసం దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు రామాంజనేయరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రాఘవయ్య, వేమయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి చెట్లకు కొమ్మల కత్తిరింపు తప్పనిసరి..

**సుండుపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఈ డిగపల్లి సచివాలయం 2 నందు ఉద్యాన శాఖ శాస్త్రవేత్త రేణుక ప్రసాద్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ మామిడి కాయల కోత తర్వాత మామిడి తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు కాయలు కోసిన తర్వాత ఏడు నుంచి పది రోజులు చెట్లకు విశ్రాంతినిచ్చి, జూలై 20 లోగా కొమ్మల కత్తిరింపులు చేయాలి గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి ,గాలి లోపలికి ప్రసరించేలా తల పైన కొమ్మలను కత్తిరించాలి,అదేవిధంగా తూర్పు పడమర దిక్కులలో కూడా కొమ్మలను కత్తిరించి గుబురుగా లేకుండా సూర్యరశ్మి ,గాలి చెట్ల లోపలికి చేరేలా చేయాలి. చీడపీడలు ఆశించిన కొమ్మలను, కాయల కోత తర్వాత తోటలలో పడి ఉన్న టెంకలను,ఎండు పుల్లలను ఏరి కాల్చివేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనిత, అగ్రికల్చర్ సిబ్బంది శ్రీకాంత్, రాజేష్ నాయక్, జనసేన నాయకుడు రామ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**బద్వేలు, ఆగస్టు 22 ప్రభాతవార్త**



రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బద్వేల్ పట్టణ ప్రజలకు మరియు బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని బద్వేల్ పోలీస్ స్టేషన్ సిఐ లింగప్ప, ఎస్ ఐ సత్యనారాయణలు పేర్కొన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ట సందర్భముగా కానీ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని మరియు విగ్రహ ప్రతిష్టకు ఏర్పాటు చేసుకునే వినాయక కమిటీ సభ్యులు వినాయక విగ్రహ ప్రతిష్టకు సంబంధించి పోలీసుల ద్వారా అవసరమైనటువంటి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో కానీ విగ్రహాన్ని ఊరేగింపు చేసే సమయంలో గానీ నిమజ్జనం సమయంలో గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసే నిమిత్తము అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**బద్వేలు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**



పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ (అటానమస్ ) కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైనట్లు సంబంధిత కళాశాల పరిపాలనాధికారి రాచపూడి సాయిక్రిష్ణ తెలిపారు . ఈ జాబ్ మేళాలలో అపోలో, రెడ్డిస్ గ్రో, గ్రీన్ టెక్ లాంటి 16 కంపెనీల వారు ఈ జాబ్ మేళాలలో పాల్గొన్నాయన్నారు. మొ త్తం 264 మంది అభ్యర్థులు ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకోగా 116మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. . ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల సిబ్బంది జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీనివాసులరెడ్డి, ఎ.పి.ఎస్ డిసి, సీడాప్ టీంలు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పా ల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన

**కలికిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు కురవడం వల్ల అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండలంలోని మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలోని కొటాల గ్రామంలో నిర్వహించిన 104 సేవల్లో భాగంగా హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు కాలానుగుణంగా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, అతిసార, టైఫాయిడ్, కామెర్లు, కళ్లకలక వంటి జబ్బులపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి బట్టలు ఎక్కువ సేపు వేసుకోరాదని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వీధుల్లో అమ్మే పానీయాలు, ఆహార పదార్థాలను తినరాదని, ముఖ్యంగా పానీపూరి, గోబీ లాంటివి, జ్వరాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చూపించుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు చేతులు శుభ్రత గురించి అవగాహన కల్పించారు. టీబీ, ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సుధాకర్, టీచర్లు శంకర్, అజంతుల్లా, సీహెచ్ఓ చందు ప్రియ, ఏఎన్ఎం మల్లీశ్వరి, ఆశాకార్యకర్తలు గంగాదేవి, ఆదిలక్ష్మి, 104 సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి

**పెండ్లిమర్రి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరు పెట్రోలు బంకు వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. వాహనదారులకు లైసెన్సులు, అలాగే హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ చల్లని దొర మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, 4 చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అలాగే వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని పరిమిత వేగంగా ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదాలకు గురి కాకుండా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీని పల్లెల నుంచి బలోపేతం చేయాలి

**పీలేరు :ఆగస్టు 22 ప్రభాతవార్త :**



వైఎస్సార్సీపీని పల్లెల నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లెలో జరిగిన వైఎస్సార్సీపీ ప్రచారవిభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏ సమస్య ఎదురైనా సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని కోరారు.

## కలికిరిలో ముగ్గురు కిలాడీ లేడీలు అరెస్ట్

**కలికిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామాల్లో ప్రజలపై మత్తు మందు చల్లి చోరీలకు, హత్యాయత్నంకు పాల్పడిన ముగ్గురు కిలాడీ లేడీలను శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ సమీపంలో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ అనిల్ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెకు చెందిన ఆవుల రత్నమ్మ(40), ఎస్.అంజమ్మ(55), ఆవుల సరోజమ్మ(28), ఆవుల రామయ్య(45), ఎస్.రమేష్(35)లు ఈ నెల 20వ తేదీ కలికిరి పంచాయతీ తుమ్మలపేట, వడ్డెపల్లెలో అన్నంలో మత్తు మందు చల్లి నాటుకోళ్లకు పెట్టి చోరీలకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని గ్రహించిన గ్రామస్థుడు చంద్రశేఖర్ వీరిని అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆవుల రత్నమ్మ, ఆవుల రామయ్యలు చంద్రశేఖర్‌పై కత్తితో హత్య యత్నానికి పాల్పడ్డారు. దీంతో చంద్రశేఖర్ కేకలు వేయగా గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకోగా ముగ్గురు మహిళలు, రమేష్‌లు పరారయ్యారు. చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు సీఐ అనిల్‌కుమార్ దర్యాప్తు ముమ్మరం చేసి శుక్రవారం కలికిరి ఎస్టీ కాలనీ సమీపంలో ముగ్గురు మహిళలను అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారయ్యారు. ఈ ముగ్గురిని రిమాండ్ నిమిత్తం వాల్మీకిపురం కోర్టుకు పంపినట్లు సీఐ తెలిపారు. ఈ అరెస్టులో హెడ్ కానిస్టేబుళ్లు మదనమోహన్‌రెడ్డి, మహ్మద్ అలీ, కానిస్టేబుల్ దినేష్, మహిళా కానిస్టేబుల్ సరస్వతి, మహిళా హోంగార్డు రెడ్డికుమారి తదితరులు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో ముందుండాలి

**రాజంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో రాష్ట్రంలో అన్నమయ్యజిల్లా ముందంజలో ఉండేలా అధికారులందరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వామిత్వ, శానిటేషన్, సా సా, కౌసల్యం సర్వే, హౌసింగ్, పెన్షన్స్ తదితర అంశాలపై రాజంపేట మదనపల్లి సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ రాయచోటి,జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు జిల్లా అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 భాగంగా కేంద్ర ప్రభుత్వ స్వామిత్వ స్కీమ్ సర్వే ను గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ పనులను కేటాయించిన లక్ష్యాలను నిర్ణయించిన గడువు లోపల క్వాలిటీ డేటా ఎంట్రీ తో పూర్తిచేయాలని దీనిపై ప్రతిరోజూ జాయింట్ కలెక్టర్ తో రివ్యూ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విధంగా చూడాలని, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో అవార్డు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గృహ నిర్మాణ పనులు, కౌసల్యం సర్వే పనులలో పురోగతి సాధించాలని జిల్లా అధికారులకు వివరించారు.

## ఉచిత కంటి పొర చికిత్సను సద్వినియోగం చేసుకోవాలి

**పులివెందుల , ఆగస్ట్ 22, ప్రభాత వార్త:**

ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని భాకరాపురం జయమ్మ కాలనీలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో కంభం తిరుపాల్ రెడ్డి, ధర్మపత్ని రామ లచ్చుమ్మ జ్ఞాపకార్థం కంభం తిరుపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తులసమ్మ హాస్పిటల్ చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రారెడ్డి, వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రవి శంకర్ లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి శుక్లాం ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు, మందులు, కాటన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి చికిత్స చేసిన రెండు గంటలలోనే ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కంటి ఆపరేషన్కు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అక్కడికి వచ్చిన వారికి ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కంటి చికిత్సకు వచ్చేవారు ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబరు తప్పని సరిగా తీసుకొని రావాలన్నారు. ఈ కంటి పరీక్షలు 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ చక్కటి సదవకాశాన్ని పులివెందుల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం

**రాజుపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెలవలి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్ ఫండ్ అండ్ వర్కర్ స్కీం వారు ఏపీ ఎస్ ఏ సి ఎస్ మరియు దిశ కడప జిల్లా వారి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది సహకారంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో దర్బార్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి ఎలా సంక్రమిస్తుందో దాని నుండి మనం ఎలా రక్షించుకోవాలో వివరించారు. వ్యాధి సోకిన వారిని చిన్న చూపు చూడరాదని వారికి ప్రత్యేక శ్రద్ధతో వైద్యంను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిత బాలికల రక్షణ అవగాహన

**బద్వేలు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం అభయ భవిత్త బాలికల రక్షణకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అభయ పౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, జీవితం మనదే జీవం మనదే అనే భావనతో బాలికలు భద్రతగా ఉండేందుకు పది ముఖ్య సూత్రాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళలు అప్రమత్తంగా ఉండడం, నిర్భయంగా జీవించడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు 100 పోలీస్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. బాలికలలో ఆత్మస్థైర్యం, ధైర్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అభయ భవిత బృంద సభ్యులు ఓ.ఎస్.వి ప్రసాద్,పి అంబేద్కర్, రత్నం స్కూల్ కరస్పాండెంట్ తలారి రత్నం, ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, సోద్దల పెంచలయ్య, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు మరియు సుమారు 430 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 14 దోభిఘాట్ లకు ప్రతిపాదనలు

**దువ్వూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 14చోట్ల దోబీ ఖానాల నిర్మానానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరులోని దోబీ ఖానాకు మరమ్మత్తుల నిమిత్తం 3 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపామని, అలాగే గుడిపాడు, బుక్కాయ పల్లె, మాసన పల్లె, నేలటూరు, ఇడ మడక తదితర గ్రామాల్లో దోబీ ఘాట్ లు నిర్మించేందుకు ఈ ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. ప్రతిపాదనలు బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అవుతాయని ఒక్కొక్క దోబీ ఘాట్ కు 10 లక్షల రూపాయల చొప్పున నిధులు విడుదల చేస్తారన్నారు. ప్రతిపాదనలు ఆమోదించిన వెంటనే పనులు మొదలవుతాయని తెలిపారు.

**CHANGE OF NAME**

I, Veluri Sreelatha W/o K V Muralikrishna, R/o D.No: 1-117B, Rayalacheruvu (V&P), Main Road, Yadiki (M), Ananthapur Dist., A.P - 515455. My Daughter Name was wrongly mentioned as Kamatham Thrayokthi (Old) instead of **KAMATHAM VENKATA THRAYOKTHI (New).** My Name is also wrongly mentioned as Sreelatha (Old) instead of **VELURI SREELATHA(New)**&My Husband Name was wrongly mentioned as Murali (Old) instead of **K V MURALIKRISHNA(New).**

## మొక్కలు పెంచుదాం
## భావితరాలకు బాసటగా నిలుద్దాం



మైదుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:
మండలంలోని వనిపెంట ఎం.జె.పి.ఏ.పి.బి.సి వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వి.నిర్మల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఎస్.నసీ రున్నిసా బేగంల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన లెక్కలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నరసింహులు ఉపాధ్యాయిని బృందం మరియు విద్యార్థినుల చేత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పర్యావరణ మిత్ర ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల. వెంకటేశ్వరరెడ్డి అందజేసిన 100 దురంతాలు మొక్కలను నూరు మంది విద్యార్థులు చేత ఒకే సమయంలో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.నరసింహులు, ప్రిన్సిపల్ వి.నిర్మల మాట్లాడుతూ సృష్టిలోని సమస్త జీవరాశి మనుగడకు ఆధార భూతమైన జీవనాధారమైన మొక్కలను పెంచడం మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లి రోజు, పండుగల రోజులు,గృహప్రవేశాలు తదితర శుభకార్యాల సందర్భాలలో విధిగా ఒక మొక్కను నాటి సంరక్షించ వలసినదిగా తెలియజేశారు. ఈ నాటికి 8990 మొక్కలు అందజేసి నాటించి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ లెక్కల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గజ్జల.వెంకటేశ్వర రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అనురాధ వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.శైలజ, స్టాఫ్ నర్స్ కె.సౌమ్య రాణి ఉపాధ్యాయినిలు ఎస్. వసంతకుమారి, ఎం.ఉషా రాణి, దస్తగిరమ్మ, పి. సుధా, శ్రీ చైతన్య తదితరులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించద్దు

తొండూరు ఆగస్టు 22 ప్రభాతవార్త :



వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా అంగవైకల్యంతో తీసుకుంటున్న అర్హులైన వికలాంగుల పింఛన్లను రద్దు చేయడం బాధాకరమైన విషయమని ఇది కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం సహితుకమైన చర్య కాదని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి రాములు తెలియజేశారు స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని రకాల దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న అధికార యంత్రాంగంఈ నెల 10వ తేదీ నుంచిసచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు. ఎంతోమంది అర్హులను సైతం అనర్హులుగా ధ్రువీకరించినట్లుగా నోటీసు అందజేశారన్నారు. మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందని. దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుంది అని వ్యక్తం చేశారు. అర్హులకు అందని పక్షంలో ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సిపిఐ సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష, ఏరియా నాయకులు అంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ మెటీరియల్ పంపిణీ



తొండూరు ఆగస్టు 22 ప్రభాతవార్త :
గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. పులివెందుల కు చెందిన రాచమల్లు సునీల్ కుమార్ రెడ్డి రూ.12,000 విలువైన ఎన్ఎమ్ఎమ్ఎస్ మెటీరియల్ ను 45 మంది విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సునీల్ కుమార్ రెడ్డి చేసిన ఈ సహాయం విద్యార్థులకు చదువులో ఉపయోగపడుతుందన్నారు.

## సమాజానికి రోల్ మోడల్ కావాలి



తంబళ్లపల్లె ఆగస్టు 22 ప్రభాతవార్త ః
నేటి సమాజానికి మీరే రోల్ మోడల్గా నిలవాలి తల్లీ అంటూ తాసీల్దార్ శ్రీనివాసులు బాలికలను ప్రశంసించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ, విద్యా విధానం పై ఆరాతీసి అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో బాటు తల్లిదండ్రులు ,గురువులను గౌరవించి ఉన్నత శిఖరాలకు చేరి తద్వారా సమాజ సేవతో ఆదర్శవంతులుగా నిలవాలని సూచించారు. ఆయన వెంట హెడ్మాస్టర్ శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, వీఆర్వోలు నాగరాజు, వెంకటరమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు వైద్యం అందాలి



తంబళ్లపల్లె ఆగస్టు 22 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నిరుపేదకు సకాలంలో వైద్య సేవలు అందించాలని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలోని దంత వైద్యం, బాలింతల వార్డు, ఎక్స్ రే యూనిట్, ఓ.పి తనిఖీ చేసి రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు లతో మధ్యాహ్న భోజనం తనిఖీ తో పాటు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చే మెనూతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది గ్లోరీ, కస్తూరిబా గురుకుల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బాలబాలికల షూటింగ్బాల్ జట్లు ఎంపిక

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :
మదనపల్లె మండలంలోని పుంగనూరు రోడ్డులోని గ్రీన్వ్యాలీ స్కూల్లో ఈనెల 24న ఆదివారం అన్నమయ్య జిల్లా జూనియర్ బాల బాలికల షూటింగ్బాల్ జట్లు ఎంపిక నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి గౌతమి తెలిపారు. ఈ ఎంపికలు గ్రీన్వాల్యీస్కూల్లో ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు ఏప్రిల్ 1 2006 తరువాత జన్మించిన వారై ఉండాలని, ఆధార్కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాలకు 6281881022 సెల్నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## రేషన్ బియ్యం పంపిణీలో అలసత్వం వీడాలి

తంబళ్లపల్లె ఆగస్టు 22 ప్రభాతవార్త ః



స్టోర్ డీలర్లు లబ్ధిదారులకు సకాలంలో బియ్యం, నిత్యావసరాల పంపిణీలో అలసత్వం వహించరాదని తాసీల్దారు శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం జరిగిన స్టోర్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ తొలుత వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇండ్లకు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం తంబళ్లపల్లె లోని చౌక దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సకాలంలో డీడీలు చెల్లించి పంపిణీకి సహకరించాలని రేషన్ పంపిణీ లో ఎలాంటి అవకతవకలు సహించేది లేదని సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిటి నవీన్, అర్.ఐ ముద్దుకృష్ణ, వీఆర్వోలు నాగరాజు, వెంకటరమణ, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

రామాపురం ఆగస్టు 22. ప్రభాతవార్త :



దోమలద్వారా వ్యాప్తి వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి పేర్కొన్నారు. గురువారం రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ల్యాబ్ టెక్నీషియన్ను రికార్డులను పరిశీలించారు. అక్కడి వైద్యులతో కలిసి మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలోని కోనంపేట సచివాలయం, లక్కిరెడ్డిపల్లి సచివాలయము, లక్కిరెడ్డిపల్లి బాలసదనం విద్యాపీఠము సూరకవాండ్లపల్లి గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే నీ డ్రై డే కార్యక్రమం గా జరపాలని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. వెక్టార్ కంట్రోల్ మరియు ఫ్రైడే డ్రైడేలను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ జి జయరామయ్య ,పి రవీంద్ర ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. బి రేఖ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి.దేవదానం, ఎంపిహెచ్ఈ ఓ. ఆరోగ్య కార్యకర్తలు ఓబులేసు. రాజేంద్ర ప్రసాద్. క్రిస్టఫర్. వి.బిబి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 22ప్రభాతవార్త:



వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సౌజన్యంతో బి.కోడూరు మండలం ఆనం వారి పల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు గర్భ నిర్ధారణ పరీక్షలు, ఎదకరాని పశువులను గుర్తించి చికిత్స చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని ఉపసంచాలకులు కడప డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. గర్భకోశ వ్యాధులకు సంబంధించి డాక్టర్ శివరాం రెడ్డి కడప వారు వైద్యం అందించారు. డాక్టర్ శ్రీధర్ లింగారెడ్డి సహాయ సంచాలకులు సి. కె. దిన్నె వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి రైతులు సరైన సమయంలో ఎదను గుర్తించి సూదులు వేయించాలని సూచించారు . డాక్టర్ కే.వెంకటసుబ్బయ్య సహాయ సంచాలకులు బి. మఠం వారు పాడిపశువుల యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్ మహేశ్వర్ రెడ్డి పశువైద్యశాల పెద్దిరాజు పల్లె డాక్టర్ హేమలత పశువైద్యశాల ప్రబలవీడు డాక్టర్ స్నిగ్ధ ప్రణీత, బి. కోడూరు పాల్గొన్నారు.

## మదనపల్లెలో ఏసిబి సోదాలు

మదనపల్లెక్రైమ్, ఆగస్టు 22 ప్రభాతవార్త.



మదనపల్లెలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కర్నూలు జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో ఏఓగా పని చేస్తున్న మూడే బాలు నాయక్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడన్న కేసులో పట్టుబడ్డాడు. మూడే బాలు నాయక్ కుటుంబ సభ్యులు, బంధువులు మదనపల్లిలో ఉన్నారు. దీంతో ఏసిబి అడిషనల్ ఎస్పీ విజయకుమారి ఆదేశాల మేరకు మదనపల్లె కురవంకలోని రవీంద్రనగర్లో ఉన్న బాలునాయక్ కుమారుడు శ్రీకాంత్ నాయక్, రామారావు కాలనీలో ఉన్న వియ్యంకుడు వాలేనాయక్ ఇంట్లో ఏసీబీ సిఐలు హమీద్ ఖాన్, నరసింహారావు, సిబ్బంది సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మదనపల్లెలో రెండు చోట్ల, రాయచోటి, తిరుపతి, కర్నూల్ ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు చేపట్టామన్నారు. దాడులకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. మీడియాకు వివరాలను ఉన్నతస్థాయి అధికారులు వెల్లడిస్తారని తెలిపారు. అయితే మదనపల్లెలో కొన్ని విలువైన డాక్యుమెంట్లు దొరికినట్లు సమాచారం.

## నవధాన్యాల సాగు వలన ఎంతో ప్రయోజనకరం

సుండుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం వడ్లపల్లి నందు ఎఫ్పిఓ అధ్యక్షులు పి శ్రీనివాసులు మామిడి తోటలో 25 రకాల నవధానాలతో పీఎండిఎస్ విధానంలో విత్తనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పకృతి వ్యవసాయ విభాగ ఎన్ ఎఫ్ఏ వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పొలములో భూమిలో నూనె గింజలు పప్పు ధాన్యాలు చిరుధాన్యాలు 20 నుండి 30 రకాల విత్తనాలు వేయడం వలన భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూమి సారవంతమవుతుందని, భూమిలో వానపాముల అభివృద్ధి భూమి గుల్ల భారుతుందని పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయని వివరించారు. రైతు సుమారు 7 ఎకరాలు మామిడి తోటలో పిఎండిఎస్ విధానములో వేయడం జరిగిందని వివరించారు. అనంతరం సిబ్బంది వేసిన ఏటీఎం మోడల్ ను సందర్శించారు ఇందులో యూనిట్ ఇంచార్జ్ రామ్మోహన్, ఆంజనేయులు, సిడిఎఫ్ రమేష్, ఐసిఆర్పి గురులక్ష్మిరెడ్డి పార్వతి, శివరాం, రామచంద్ర, రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలి

తంబళ్లపల్లె ఆగస్టు 22 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె మండలం లో ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలని ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈసీ మహేష్ తో కలిసి క్షేత్ర సహాయకులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు గ్రామాలలో పర్యటించి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించడానికి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. నీటి పరివాహక ప్రాంతాలతో పాటు రైతుల పొలాల వద్ద నీటి సంరక్షణ పనులు చేపట్టాలని అదేవిధంగా పండ్లతోటల పెంపకం, మొక్కలు పెంపకం పై దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో టెక్నికల్ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించి పనులు వేగవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్లు పుష్పకుమారి, సుజాత, బాలగంగాధర్, భూదేవి మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఓబులవారిపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త



వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఓబులవారిపల్లి. ఎస్సై మహేష్ సూచించారు. శుక్రవారం వైకోట గ్రామంలో సర్పంచ్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వినాయక చవితి పై చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రజలనుదేశించాయని మాట్లాడుతూ వినాయక విగ్రహాలకు గ్రామాల్లో ఉత్సవాలు జరుపుకునేందుకు పోలీసులు అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఘర్షణలకు చోటు ఇవ్వకుండా భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తిన చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైకోట గ్రామానికి చెందిన పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పవర్లూమ్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :



పవర్లూమ్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 11రకాల పట్టు వస్త్రాలను కేవలం చేనేత మగ్గాలపైనే తయారు చేయాలని నిబంధనలు ఉన్నా పవర్లూమ్స్ యజమానులు నిబంధనలకు ఉల్లంగించారన్నారు. చేనేత మగ్గాలపై కాకుండా యంత్రాలపై తయారు చేస్తుండడంతో మగ్గాలపై నేచే నేతన్నలకు ఉపాధి లేకుండా పోతోందని తెలిసారు. సంబంధిత శాఖ అధికారులు నిబంధనలు పాటించని పవర్లూమ్స్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేతన్నల కుటుంబాన్ని పోషించలేక ఇతరరంగాల పనులకు మరలిపోతున్నారని, చేనేత మగ్గం మీద తయారు కావాల్సిన పట్టు చీరలను పవర్లూమ్స్ యంత్రాలపై తయారు చేస్తూ చేనేత ప్రాధాన్యతను తగ్గిస్తున్నారని తెలిపారు. చేనేతలు అనాదిగా వస్తున్న వృత్తి నుంచి ఇతర రంగాల వైపు మళ్ళిపోతే ఈ కళ అంతరించడమే కాకుండా దీనిమీద ఆధారపడిన కుటుంబాలు జీవనాధారం కోల్పోతారన్నారు. పవర్లూమ్స్లో తయారు చేస్తున్న చేనేత రకాలను నిలుపదల చేసి చేనేతను ఆదుకోవాలని తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యకు చర్యలు తీసుకోవాలి

### బహుజన యువసేన అధ్యక్షులు పునీత్

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు చర్యలు తీసుకోవాలని శుక్రవారం బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ సబ్కలెక్టర్ కార్యాలయ ఏఓకు విన్నవించారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురిచేస్తూ పెద్ద తలనొప్పిగా ట్రాఫిక్ మారిందని, జిల్లా హోదా కలిగిన మదనపల్లె రోడ్ల మీద ప్రజలు, పిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రయాణించాలంటేనే భయపడే పరిస్తితి నెలకొందన్నారు. ఈ సమస్యపై విద్యుత్, ఆర్అండ్బి, మున్సిపల్ అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. పట్టణానికి పక్కనే ఉన్న వాల్మీకిపురం, అంగళ్ళు, తంబళ్ళపల్లె వంటి చిన్న చిన్న ఊర్లల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారని, పట్టణంలో మాత్రం అధికారులు ఈ సమస్యపై ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లుకు అడ్డంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు, ఆర్అండ్బి స్థలాల ఆక్రమణలు, మున్సిపల్ కాలువపై ఉన్న ఆక్రమణలు, పుట్పాత్లపై ఉన్న చిరువ్యాపారస్తులను తొలగించాలని అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరిక్రిష్ణ, జిలాని, శశికుమార్, వినయ్, నవీన్, నాగేంద్ర, భాను, శ్రీనివాసులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల సంఘం ప్రతిష్టను మసక బార్చుతోంది

### కాంగ్రెస్పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కె.బాషా

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :



బిజెపి ఓట్లు తొలగింపుతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను మసకబార్చుతోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్కె.బాషా అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే ఓట్లు తొలగింపు, కొత్త ఓట్లును పెద్దమొత్తంలో చేర్చడంపైన ప్రజల్లో నెలకొన్న ఆపోహాలను తొలగించాల్సిన బాధ్యత ఎన్నికల కమీషన్పై ఉందన్నారు. దీనిపై ప్రజల్లో సంపూర్ణ అవగాహన వస్తేనే ఓటర్ల జాబితా ఆక్రమాలకు అడ్డుకట్టు పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఆనూహ్య స్పందన వస్తోందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్గాంధీ ప్రజలను క్షేత్రస్థాయిలో కలుసుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలో కీకలమైన ఎన్నికల వ్యవస్థ పరిధిలో ఓటర్ల జాబితా లోపాలను రాహుల్గాంధీ ఓటు దోపిడిపై వివరణాత్మకంగా ప్రజల ముందు ఉంచారని వివరించారు. ఇలాంటి చర్యలతో శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు చోరీకి గురవుతున్నాయని, కావున ఓట్లు చోరీ కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంలో ఓటర్ అధికార్ యాత్రనచేపట్టిన లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్గాంధీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

## హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

పీలేరు ఆగస్టు 22 ప్రభాతవార్త:
హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పీలేరు సబ్ జైల్స్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ మండలి అన్నమయ్య జిల్లా అధికారి డాక్టర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం పీలేరు సబ్ జైలులో సాతి, ఐసిటిసి, కోర్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్. ఐఇసి క్యాంపెయిన్ లో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై పీలేరు సబ్ జైలులో సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ సమాచారాన్ని ప్రజల నుంచి పొందేందుకు, అవసరమైన అవగాహన పెంపొందించేందుకు న్యాకో రాష్ట్రస్థాయిలో రెండు నెలల పాటు “మీకు తెలుసా“ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సబ్ జైలు సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండడంతోపాటు, ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఐసిటిసి కౌన్సిలర్ రవి మాట్లాడుతూ హెచ్ఐవిపై రూపొందించబడిన ఎనిమిది రకాల అంశాల ద్వారా ఎనిమిది వారాల పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల అవగాహ కల్పించడంతో ఎక్కువమంది హెచ్ఐవి రక్త పరీక్షలు చేసుకునేలా జాగ్రుతి పరచడం జరుగుతుందని చెప్పారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017 అనుసరించి హెచ్ఐవి బాధితుల పట్ల చిన్న చూపు, వివక్షతను చూపడం నేరమన్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కె. చంద్రశేఖర్, జైలు సిబ్బంది, ఐసిటిసి కౌన్సిలర్ రవి, కోర్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత, సిబ్బంది హసీన, శైలజ, పిసి పవన్, తదితరులు పాల్గొన్నారు.


హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 104వ మహాజనసభ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాత వార్త :



ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ 104వ మహాజనసభ శుక్రవారం బ్యాంకు ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పరిపాలన నివేదికలో చార్టర్డ్ అకౌంటెంట్ సమర్పించిన ఆడిట్ రిపోర్ట్ను సభ ఆమోదించింది. అలాగే జమా-ఖర్చులు, ఆస్తులు-అప్పులు, లాభనష్టాలపై సమగ్ర చర్చ జరిపి తీర్మానాలు ఆమోదించారు.ఆడిట్ నివేదిక ప్రకారం నికర లాభాన్ని బైలా నిబంధనలకు అనుగుణంగా కేటాయించి, సభ్యులకు డివిడెండ్ ప్రకటించారు. ఆమోదిత బడ్జెట్ అంచనాలకు మించి జరిగిన ఖర్చులను కూడా పరిశీలించి సభ ఆమోదం తెలిపింది. కొత్త సభ్యుల చేర్పు, అదనపు షేర్ల కేటాయింపు, సభ్యత్వం ఉపసంహరించుకున్న వారి జాబితాను సభ రాటిఫై చేసింది. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్ను తిరిగి నియమిస్తూ తీర్మానం ఆమోదించారు. సభకు హాజరైన బ్యాంకు సభ్యులు చర్చల్లో పాల్గొని అనేక అంశాలపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా టౌన్ బ్యాంకు అధ్యక్షులు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు అక్రం గౌస్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. నిరంజన్ రెడ్డి, డైరెక్టర్లు గోదిన గంగాధర్, ఎల్లాల కుమార రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, ఖలీల్ భాష, సుధీర్ పాల్గొన్నారు.

## చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం

సిద్ధవటం ఆగస్టు 22 ప్రభాతవార్త



రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా నియమితులైన మొట్టమొదటిసారి నియోజ కవర్గంలో అడుగుపెట్టి చమర్తి జగన్మోహన్ రాజుకు సిద్ధవటం కమ్మ పాలెం ఆంజనేయస్వామి గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. టపాసులు పేలుస్తూ చమర్తికి అతికారి కృష్ణ అనుచరులు, నాయకులు కార్యకర్తలు గజమాలతో శాలువాకప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు మోహన్ రెడ్డి కస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ మండల డిసిసి ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి యువ నాయకుడు రాజనాయుడు మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ మాజీ మార్కెట్ చైర్మన్ జవహర్ భాష ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పల వెంకటసుబ్బయ్య సీనియర్ తెలుగుదేశం నాయకుడు చెంచయ్య నాయుడు సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉప సర్పంచ్ హిదాయతుల్లా రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ మల్లు వెంకటసుబ్బారెడ్డి లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు జంగాలపల్లె సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు ప్రతాప్ నాయుడు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస నాయుడు దేరంగుల శ్రీకాంత్ ఎన్ఆర్ఐ చంద్ర అవ్వారు రవిశంకర్ మహబూబ్ బాషా అక్కిశెట్టి మనీ ఉప మండల అధ్యక్షుడు మాస బాలకృష్ణ రాటాల రామయ్య జింకా శివ సుధా మురళి తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన పెన్షన్లు పునరుద్ధరించాలి

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలం కేంద్రంలోని, సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్,మండల సిపిఎం కార్యదర్శి జి.సునీల్ కుమార్ సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అర్హులైన, విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల పెన్షన్లు తగ్గించాలని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ప్రజావిరుద్ధ చర్య అని ఆరోపించారు. వికలాంగుల పెన్షన్లుకు కోత విధించడం క్రూరమైన చర్య అని దానిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. ఈ హక్కులు ప్రజా ఉద్యమాలు, ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా అందబడ్డాయి అని గుర్తు చేశారు. ఒకటిన్నర ఏడాది పూర్తి కాకముందే ప్రభుత్వం నిజమైన ప్రజా వ్యతిరేక ఎజెండా బయటపడిందని విమర్శించారు. ఇది కేవలం సంక్షేమ సమస్య కాదని, పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు వేసి పన్నుల రూపంలో తీసుకుని, ధనవంతులకు ఇవ్వాలన్న నెయోలిబరల్ పాలసీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే పెన్షన్లను బేశరత్తుగా పునరుద్ధరించాలి, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బుద్దెనబోయిన హరి, యర్రంపల్లి అజయ్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## డీలర్ల సంఘం అధ్యక్షుడిగా మండ్ల రామాంజనేయులు



లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 22, ప్రభాతవార్త
లక్కిరెడ్డిపల్లి మండల రేషన్ షాపులు డీలన్ల సంఘం అధ్యక్షుడిగా మండ్ల రామాంజనేయులును శుక్రవారం రేషన్ షాపు డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడుగా మండల రామాంజనేయులు ఉపాధ్యక్షుడిగా పి సుబ్బయ్య సెక్రటరీగా అన్వర్ భాషలు ఎన్నుకున్నట్లు సంఘ అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని రామాంజనేయులు తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వం నుంచి డీలర్లకు వచ్చే వారితోష్టాన్ని సరాసరి డీలర్ల ఖాతాలోకి చూస్తామన్నారు అనంతరం తాసిల్దార్ కాంత్ కుమార్ డిటి రెడ్డన్నను ఆర్ఐ లను శాలువతో డీలర్లు సన్మానించారు

## వెలిగల్లు జలాశయంలో
## వినాయక విగ్రహాలు నిమజ్జనం నిషేధం

గాలివీడు, ఆగస్టు 22(ప్రభాతవార్త):
వెలిగల్లు జలాశయంలో వినాయక విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందని ప్రాజెక్టు ఏఈ సాంబశివుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టు శుద్ధి జలాలను రాయచోటి, గాలివీడు ప్రాంతాలకు తాగునీటి కోసం వినియోగిస్తున్నందున నిమజ్జనాన్ని నిషేధించామన్నారు. అంతేకాక ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారుచేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కరగక అందులో ఉన్న రసాయనాలు విషవాయువులుగా మారి చాపలు, ఇతర జలచరాలు మృత్యువాత పడతాయన్న కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం చుట్టుపక్కల గ్రామాల చెరువుల్లో నిర్వహించుకోవాలని వారు సూచించారు.

## ఒంటిమిట్టలో ఇన్చార్జి కు ఘన స్వాగతం

ఒంటిమిట్ట ఆగస్టు 22( ప్రభాతవార్త)



రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకుడిగా సేవలందించిన చమర్తి. మోహన్ రాజుకు పార్టీ అధిష్టానము ఆయన సేవలకు తగ్గ ప్రతిఫలంగా నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జిగా తీర్మానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మొట్టమొదటిసారిగా ఆయన నియోజకవర్గ పార్లమెంట్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న అనంతరము శ్రీ కోదండ రామ స్వామి దర్శనార్థం శుక్రవారం ఒంటిమిట్టకు రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రాజుకు గజమాలతో ఆహ్వానం పలుకుతూ ర్యాలీగా తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు ఇన్చార్జికు ఆలయ లాంచనాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు గ్రామం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరు. ముద్దు కృష్ణారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ వెంకటరమణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, కొత్తపల్లె .బొబ్బిలి రాయుడు, బొడ్డే. వెంకటరమణ ,లక్ష్మీనారాయణ, నల్లగొండ .సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దుర్గలమ్మ

రామసముద్రం ఆగస్ట్ 22 ప్రభాతవార్త



రామసముద్రం మండలకేంద్రంలో ని బిసి కాలనీ వద్ద వెలిసిన దుర్గలమ్మ ఆలయం నందు ఆఖరి శ్రావణ శుక్రవారం మరవరలక్ష్మి పర్వదినం రోజున భక్తులు ఘనంగాపూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. దుర్గలమ్మకు పలురకాల పుష్పాలు, నిమ్మకాయల హారం, వేపాకుతో అలంకరణ చేశారు. పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పూజారి భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజంపేట నియోజకవర్గంలో
## అన్నిమండలాల్లో స్విమ్మింగ్ పూల్స్

రాజంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త



చెయ్యేరు నదిలో పడి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు దుర్మరణం చెందడం పట్ల రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సరదా కోసం ఈతకు వెళ్లి మృత్యువాత పడడం ఎంతో బాధించిందని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా యువత ఈత నేర్చుకునేందుకు ఇలా నదులకు వెళ్లి ఇబ్బంది పడకుండా రాజ్యసభ నిధులతో కానీ లేదంటే సొంత నిధులతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఒక్కో స్విమ్మింగ్ పూల్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపడతామని ఆయన పేర్కొన్నారు. ముగ్గురు విద్యార్థులకు 50 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

## బ్రహ్మం సాగర్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని బ్రహ్మసాగర్ రిజర్వాయర్ ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలించారు. శుక్రవారం ముందుగా బ్రహ్మసాగర్ రిజర్వాయర్ పరిధిలోని అయకట్టు ప్రాంతాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో రిజర్వాయర్ లో నీటిమట్టం, స్టోరేజీ కెపాసిటీ, కుడి ఎడమ కాలువల స్థితిగతులపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ అనంతరం కుడి, ఎడమ కాలువల్లో నీటి ప్రవాహం, కాలువల మరమ్మతులు, ఆయకట్టుకు అవసరమైన నీటి లభ్యత మొదలైన వివరాలను చర్చించారు. రిజర్వాయర్‌లో నీటి ప్రస్తుత మట్టం, ఇన్ ఫ్లో వివరాలను, రిజర్వాయర్, పిల్ల కాలువల మ్యాప్ ను పరిశీలించి.. స్టోరేజీ సామర్థం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. పోరుమామిళ్ల, బద్వేలు ప్రాంతాల్లోని ప్రధాన ఎం.ఐ. ట్యాంకులను పూర్తిగా నింపి ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తున్నామని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, కాలువల మరమ్మతులు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించిన ఇరిగేషన్ అధికారులు వారి వెంట బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, ఇరిగేషన్ ఎస్.ఈ. వెంకటరామయ్య, బద్వేలు డివిజన్ ఈఈ మధుసూదన్ రెడ్డి, డిఈలు, తఏఈఈ ముద్దం నాగేశ్వరరావు, రెవిన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## యూరియా లేదని రైతులకు ఆందోళన వద్దు

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త




జిల్లాలో యూరియా కొరత ఏర్పడిందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన యూరియా కొరతపై పత్రికా ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లాలోని రైతులందరికీ యూరియా అందుబాటులో ఉందని, వరి పైరు ఇంకా నాట్లు మొదలు కాకముందే రైతులందరూ ముందుగానే కొని ఇండ్లలో భద్రపరచుకుంటున్నారని, అందువలన యూరియా కొరత ఉన్నట్లుగా భావించి రైతులు యూరియా అందుబాటులో లేనట్టుగా ఆందోళన చెందుతున్నారని వివరించారు. కావున యూరియా వరి పైరు నాటుకునే సమయానికి రైతులందరికీ ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. యూరియా గురించి రైతులు ఆందోళన పడవద్దు అని సూచించారు. ఈ ప్రభుత్వం రైతుల విషయంలో ఎలాంటి ఎరువుల కొరత రానీయదు. కావున రైతులు ఎలాంటి ఆందోళన చందవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం తోనూ జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి కావలసినంత యూరియాను సమృద్ధిగా రైతులకు అందజేస్తారని వివరించారు.

## మలేరియా నివారణకి
## దోమతెరలు తప్పనిసరిగా వాడాలి



లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 22, ప్రభాత వార్త

మలేరియా వ్యాధి నివారించాలంటే ప్రతి ఒక్కరు దోమతులను తప్పకుండా ఉపయోగించాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని కోనంపేట లక్కిరెడ్డిపల్లి బాలసదనం వసతిగృహం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైడే కార్యక్రమం జరపాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే కొద్దిపాటి నీరు నిల్వ ఉన్న అందులో లార్వా దోమ వల్ల మలేరియా మలేరియా జ్వరం యాప్ చెందుతున్నారు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్త ఊరికి నీటిని తీసివేయాలన్నారు మరుగుదొడ్లల్లో తొట్లలో ఉన్న నీటిని రెండు రోజులకు ఓసారి శుభ్రం చేయాలన్నారు అలా చేయకపోతే లార్వా చేరుకుని దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు ఆఫీసర్ జయరామయ్య సిహెచ్ఓ రవీంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి రేఖ నాయక్ దేవదానం ఆరోగ్య కార్యకర్తలు ఓబులేసు రాజేంద్రప్రసాద్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

పీలే రు ఆగస్టు 22 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 28వ మహాసభలకు ప్రతినిధిగా ఎన్నికైన సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ ఈనెల 23 నుంచి 25 వరకు సిపిఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి ఈ మహాసభలకు పీలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొంటున్నారు అని టీఎల్ వెంకటేష్ తెలియజేశారు.

## స్థల సమస్యను పరిష్కరిస్తాం

- తహసీల్దార్ భాగ్యలత, సీఐ కొండారెడ్డి



గాలివీడు, ఆగస్టు 22(ప్రభాతవార్త):

తలముడిపి శివాలయం స్థల సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ భాగ్యలత, సీఐ కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలత, సీఐ కొండారెడ్డి, ఎస్ఐ రామకృష్ణ సమక్షంలో ఇరు వర్గాలను పిలిపించి చర్చించారు. వినాయకచవితి పర్వదినం అనంతరం సమస్యను పరిష్కరిస్తామని, అంతవరకు ఇరువర్గాలు సంయమనం పాటించాలని సూచించారు. ఇదే విషయమై బాధితులు ఇటీవల కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి న్యాయం చేయాలని కోరంతో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాలతో భేటీ జరిపినట్లుగా సమాచారం. ఇదిలా ఉండగా తలముడిపి పాపాఘ్ని నదీ తీరాన సర్వే నంబర్ 533/1లో .24 ఎకరాల భూమి ఉంగా అందులో అత్యంత పురాతన శివలింగ, భ్రమరాంబిక ఆలయాలు కొలువై ఉన్నాయి. అయితే అదే చోట తమకు డీకేటీ పట్టా ఇచ్చారని కొందరు అడ్డు తగలడంతో ఈ వివాదం తలెత్తినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు.

## అక్కగార్ల గుట్టలో వెల్లువెత్తున భక్తజన సందోహం



అక్క గార్లగుట్టలో జన సందోహం

కె.వి పల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త :

పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామానికి చెందిన అక్కగార్లు గుట్టలో శ్రావణమాసం చివరి శుక్రవారం అక్కగార్లకు ప్రీతికరమైన మాసం అక్కగార్ల గుట్టలో ప్రతి ఏడాది శ్రావణమాసం అక్క గార్లకు పచ్చపోసే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరినకోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే అక్కగార్లకు ఇంటి నుంచి గుర్రాల ప్రతిమలు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. గ్రామంలో ఎవరికి ఏ కోరిక తీరాలన్న అక్క గార్లను మొక్కుకునే ఆనవాయితీ వస్తుంది. ఉదయం నుండి అక్క గార్ల గుట్టలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్న వారు కోరికలు తీరాలని వరపడేవారితో ఆలయ ప్రాంగణమంతా అక్క గార్ల నామస్మరణతో మారుమ్రోగింది. గ్రామం నుండి అక్క గార్లకు మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో భాజ భజంత్రీలతో ప్రత్యేకంగా అమ్మవారికి ఇష్టమైన గుర్రాల ప్రతిమలతో ఊరేగుతూ గుట్టకు చేరుకున్నారు. గుట్ట ఎటువైపు చూసిన భక్తులతో నిండిపోయింది. అక్కగార్లు గుట్టకు వచ్చిన భక్తాదులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసి అన్నప్రసాద వితరణ కావించారు కార్యనిర్వకులు. శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు సద్దల చక్రపాణి,పులి సత్యానారాయణ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, డీలర్ సత్యానారాయణ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, రమ ప్రకృతిక రైతు రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి దొరబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి గండబోయినపల్లి గ్రామప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని అక్క గార్లకు మొక్కు చెల్లించుకున్నారు. వచ్చేది వచ్చే ఏడాది వరకు గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలుతో ఉండేలా దీవించు తల్లి అని గ్రామప్రజలు అక్కగార్లను మొక్కుకున్నారు.

## సీసనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య బృందం

పీలేరు ఆగస్టు 22 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వల్ల వర్షాలు కురవడం వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మండలంలోని మేడి కుర్తి పి.హెచ్.సి. పరిధిలోని కొట్టాల గ్రామంలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డి.ఎమ్.హెచ్.ఓ. ఆదేశాల మేరకు కాలాను గుణంగా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా,చికున్ గన్యా అతిసారా,టైఫాయిడ్,కామెర్లు, కళ్ళ కలగ వంటి జబ్బులపై అవగాహన కల్పించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి బట్టలు ఎక్కువ సేపు వేసుకోరదని,ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వీధుల్లో అమ్మే పానీయాలు, ఆహార పదార్థాలను తినరాదని, ముఖ్యంగా పానీపూరి, గోబీ లాంటివి, జ్వరాలు వస్తే ప్రభుత్వ అస్పత్రులకు రావాలని,మరుగుదొడ్ల ఉపయోగం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీటి వనరులను కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు చేతుల శుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. టి.బి. ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సుధాకర్, టీచర్స్ శంకర, అజంతుళ్ళ,సి.హెచ్.ఓ. చందు ప్రియా, ఏ.ఎన్.ఎమ్. మల్లీశ్వరి, ఆశాకార్యకర్తలు గంగాదేవి, ఆదిలక్ష్మి, 104సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గండి అంజన్న సేవలో తేజ హై స్కూల్ విద్యార్థులు

వేంపల్లి: ఆగష్టు 22(ప్రభాత వార్త)



వేంపల్లి పట్టణంలోని ప్రముఖ తేజ హై స్కూల్ విద్యార్థులు శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి క్షేత్రంలో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహదేవరెడ్డి హెడ్ మిస్టర్ నాగేశ్వరమ్మా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడంలో విద్యార్థులు ఎన్నో అనుభవాలను తమ కనులార తెలుసుకొని వారి యొక్క నిత్యజీవితంలో ఇటు వంటి అనుభవాలు దేశం కోసం ఎటువంటి విపత్తులు వచ్చిన, లేదా అత్యవసర సేవ చేయాల్సి వచ్చిన చురుకుగా పాల్గొనేందుకు విద్యార్థులకు చిన్ననాటి నుండే అలవాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ సుభాస్, జూనియర్ అసిస్టెంట్‌లు జయచంద్రరెడ్డి, మారన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు కురబలకోట విద్యార్థి

కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :



కురబలకోట మండలం మహాత్మగాంధీ బిసి గురకుల పాఠశాలకు చెందిన విద్యార్థి గణేష్ జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 25, 26వ తేదీల్లో మదనపల్లెలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో ఈ విద్యార్థి ప్రతిభ కనపరిచాడు. బీహార్‌లోని బుద్ధగయాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొంటాడని పీడి రాజీవ్ తెలిపారు. ఈ విద్యార్థిని ఎంఈఓ ద్వారకనాథ్, ప్రిన్సిపాల్, పీడిలు అభినందించారు.

## వినాయక చవితి వేడుకలు
## ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బద్వేలు, ఆగస్టు 22, ప్రభాతవార్త




రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ మరియు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ వారి అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 27వ తేదీన జరగబోవు వినాయక చవితి పండుగకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను సూచనలను సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల ఉత్సవ కమిటీ మెంబర్లకి అలాగే కమిటీ మెంబర్స్‌కి సమావేశం నిర్వహించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని శాఖల అధికారులు పాల్గొనగా వారికి పలు సూచనలు చేశారు.

## సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ముడిపడి ఉంది




శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

పీలేరు ఆగస్టు 22 ప్రభాతవార్త :

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ముడిపడి ఉందని పీలేరు మానవత సంస్థ చైర్మన్ డాక్టర్ వి. రామచంద్ర తెలిపారు. మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పీలేరులో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, మానవత కమిటీ సభ్యులు సంయుక్తంగా శాంతి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, ప్రపంచ శాంతి సాధనకు మానవతాసంస్థ వేదిక కావాలని అన్నారు. పీలేరు మానవత సంస్థ ఇప్పటికే ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథం ద్వారా ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో సంస్థ ద్వారా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఇది ఒక ఆదర్శమైన స్వచ్ఛంద సేవా సంస్థగా నిలబడిందని తెలియజేశారు. సేవా కార్యక్రమాల పట్ల యువత మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డి, కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి, కాలేజీ ఇంచార్జ్ చంద్రశేఖర్, సిబ్బంది, పీలేరు మానవత కమిటీ సభ్యులు, చైర్మన్ వి. రామచంద్ర, అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం, కోశాధికారి జగన్మోహన్, రిటైర్డ్ అధ్యాపకులు రాయ ఆనంద్, కమిటీ సభ్యులు అక్రం బాష, గఫార్ సాహెబ్, రహత్ బాష, జీవీ రమణ, ఎం. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదం జరిగితే పరిహారం పొందవచ్చు



చిట్వేలి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

ఏదేని విద్యుత్ ప్రమాదంతో మృత్యువాత పడడం, అంగవైకల్యం సంభవించడం జరిగితే విద్యుత్ శాఖ ద్వారా పరిహారం పొందవచ్చని విద్యుత్ అదాలత్ చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి తెలిపారు.శుక్రవారం చిట్వేలి విద్యుత్ శాఖ కార్యాలయం నందు నిర్వహించిన విద్యుత్ అదాలతో కార్యక్రమంలో తాను మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదం వల్ల పరిహారం పొందడానికి స్థానిక స్టేషన్ లోని ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం ధ్రువీకరణ తప్పనిసరి అన్నారు. మృత్యువాత పడితే 5 లక్షలు, అంగవైకల్యం ఏర్పడితే 3 లక్షల వరకు పరిహారం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలకు 2 నెలల వ్యవధి లోపల వెంటనే పరిష్కారం దొరుకుతుందన్నారు.డివిజన్ పరిధిలోని చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8 మంది ఫిర్యాదులు చేశారు. కరెంటు స్తంభం మార్పు, విద్యుత్ వైర్ల మార్పు, విద్యుత్ సరఫరాల ఇబ్బందులు, సర్వీసులు వేరుపరచుట, సర్వీస్ నెంబర్ లేకపోవడం లాంటి సమస్యలు ఫిర్యాదుదారులు అందించారు. పరిశీలించి వెంటనే పరిష్కారం చూపుతామని చైర్ పర్సన్ తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సిజిఆర్ఎఫ్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా కానీ, అడ్రస్ ద్వారా కానీ తమకు ఫిర్యాదులు తెలపవచ్చని తెలిపారు. మరింత సమాచారం కోసం 08772284118 సంప్రదించవచ్చన్నారు. విద్యుత్ అధికారులు వినియోగదారుల పట్ల మర్యాదగా మెలగాలన్నారు. సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేయరాదని అధికారులకు సూచించారు. కాగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారాన్ని పాత్రికేయులకు, ప్రజలకు తెలపలేదన్న విమర్శలు జోరుగా వినిపించాయి. కార్యక్రమంలో మెంబర్ (ఫైనాన్స్) జి మధు కుమార్,ఈఈ ఎన్ రాజశేఖర్ రెడ్డి, డి ఈ ఎం మురళీధర్ రెడ్డి, ఎస్ ఏ ఓ బ్రహ్మయ్య, ఏ ఏ ఓ శిరీష, స్థానిక ఏ ఈ జివి చలపతి, విద్యుత్ సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదానం

కడప ఆగస్టు 22 ప్రభాతవార్త :

అన్నదానం సమాదానం త్రి లోకేషు న విద్యతే" అనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే కందుల శివానందరెడ్డి జ్ఞాపకార్థం, అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావనతో, కడప రిమ్స్ నందు ప్రతి, మంగళవారం మరియు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహణ. కడప జిల్లా సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం, తమ వారి వైద్య సహాయార్థం మరియు తమకు తెలిసిన వారిని పలకరించడం కోసం వచ్చి తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోక ఇబ్బంది పడే వారికి సమయానికి ఆహార అందించాలనే ఉద్దేశంతో వారి అవస్తని గమనించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ప్రతీ వారం సుమారుగా 1000 భోజన పొట్లాలు మరియు మనిషికి 2 వాటర్ ప్యాకెట్లు పంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుల శివానంద రెడ్డి సతీమణి మరియు కందుల సంస్థ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ ఈ శుక్రవారం అన్నదాన కార్యక్రమం రిమ్స్ నందు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కందుల నాని మాట్లాడుతూ నవంబర్ 2020 లో తండ్రి మరణించారని, వారి జ్ఞాపకార్థం 2024 నవంబర్ నుంచి అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అనీ తెలిపారు. ఇందులో భాగంగానే, రిమ్స్ లో మార్చురి వార్డ్ దగ్గర్లో గల మెంటల్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు గల 70 మందికి అదనంగా భోజన పొట్లాలు పంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ విద్యా సంస్థలో చదువుతున్నా వివిధ బ్రాంచ్ లో చదువుతున్న విద్యార్థులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతీ వారం భోజన ప్యాకెట్ ప్యాకింగ్ మరియు వితరణ సమయానికి రిమ్స్‌లో సహకరిస్తున్నారు అని తెలిపారు.




## నిర్లక్ష్యపు డ్రైవింగ్‌లో పరిహారం పొందజాలరు

(మరణించిన డ్రైవరు వారసులు పరిహారం పొందలేరు-సుప్రీం కోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఆగష్టు 22 ప్రభాతవార్త :

నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరణించిన వ్యక్తి యొక్క చట్ట పరమైన వారసులు మోటారు వాహనాల చట్టం అనగా ఎంవి యాక్టు క్రింద పరిహారం కోరడం కుదరదని సుప్రీం కోర్టు పునరుద్ఘాటిస్తూ కర్ణాటక హైకోర్టు నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ పి.ఎస్.నరసింహ, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం నిరాకరిస్తూ మృతుని వారసులు ఎంవి యాక్టు సెక్షన్-166 క్రింద పరిహారం పొందేందుకు దాఖలు చేసిన పిటీషన్‌ను త్రోసిపుచ్చింది. వివరాలలోకి వెళితే... ఓ వ్యక్తి ఫియర్ లీనియా కారును అతి వేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ప్రమాదానికి గురై మరణించాడు. అతని భార్య, కుమారుడు, తల్లిదండ్రులు (అప్పీలుదారులు) మోటారు వాహనాల చట్టం-1988 లోని సెక్షన్-166 క్రింద ఆర్సికెరేలోని మోటారు యాక్సిడెంట్ క్లైయిమ్స్ ట్రిబ్యునల్ (ఎంఏసిటి) ముందు రు.80 లక్షలు పరిహార దావాను దాఖలు చేశారు. వాహనం నడిపిన వ్యక్తి ప్రమాదానికి కారణమైన వ్యక్తి కాబట్టి అతని చట్ట పరమైన వారసులు పరిహారం పొందేందుకు అర్హులు కారని పేర్కొంటూ ట్రిబ్యునల్ క్లైయిం పిటీషన్‌ను కొట్టివేసింది. దీనిపై అప్పీలుదారులు హైకోర్టును ఆశ్రయించగా నింగమ్మ ఎదిరి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కేసులో 2009 సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ 13 ఎస్‌సిసి 710 ప్రకారం "మరణించిన వ్యక్తి అతి వేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుట వలన ప్రమాదం సంభవించింది. అతడు స్వయంగా తప్పు చేసినందు వలన చట్ట పరమైన వారసులు అతని మరణానికి ఎటువంటి పరిహారం పొందజాలరు, లేకుంటే ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తి స్వంత తప్పులకు పరిహారం పొందినట్లు అవుతుంది అని హైకోర్టు స్పష్టం చేసింది. మరణించిన వ్యక్తి ప్రమాదం జరిగిన వాహనం యొక్క యజమాని కాదనే వాదనను అప్పీలుదారులు లేవనెత్తారు. అందువల్ల జరిగిన నష్టానికి మరణించిన వ్యక్తికి పరిహారం చెల్లించే బాధ్యత నుండి భీమా కంపెనీ తప్పించుకోలేదని పేర్కొన్నారు. ఈ వాదనను కూడా హైకోర్టు తిరస్కరించింది. మినూ బి.మెహతా ఎదిరి బాలకృష్ణ నయన్ (1977) 2 ఎస్‌సిసి 441 ని ప్రస్తావిస్తూ మరణించిన వ్యక్తి వాహనాన్ని యజమాని (ప్రతివాది నెం.1) నుండి అప్పుగా తీసుకున్నందున అతను యజమాని స్థానంలోకి అడుగుపెట్టినట్లు భావించబడుతుందని కూడా పేర్కొన్నది, కాబట్టి భీమా సంస్థ యజమాని లేదా రుణ గ్రహీతకు వారి స్వంత నిర్లక్ష్యం వల్ల కలిగే గాయాలు లేదా మరణానికి పరిహారం చెల్లించడానికి బాధ్యత వహించదని సుస్పష్టం చేసింది. హైకోర్టు నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి సరైన కారణం లేదంటూ సుప్రీం కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టివేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (జి.నాగరత్న ఎదిరి జి.మజునాథ అండ్ అదర్స్ ఎస్ఎల్‌పి (సివిల్) నెం. 22411/2025)

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :



వ్యక్తిత్వ వికాసంపై వివరిస్తున్న దృశ్యం

పోటీ ప్రపంచంలో విజయాలు సాధించాలంటే ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని వైజ్‌పోర్సు మిషన్ వ్యవస్థాపకులు థామస్‌జాన్‌రోజ్ అన్నారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ యూనివర్శిటీలో మొదటిసంవత్సరం బిటెక్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధి థామస్ జాన్‌రోజ్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, ఆలోచన ప్రభావంతమైన కమ్యూనికేషన్స్‌ను మిళితం చేసే బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని విద్యార్థులను కోరారు. వ్యక్తిత్వ వికాసం అనేది భాహ్య ప్రదర్శన గురించే కాకుండా అంతర్గత విలువలు, క్రమశిక్షణ, నిరంతరం అభ్యాసం గురించి ఇమిడి ఉంటుందని తెలిపారు. భయాన్ని అధిగమించడం,కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, వృద్ధి, ఆధారిత, మనస్తత్వాన్ని కొనసాగించడంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. వృత్తి జీవితంలో సవాళ్ళను ఎదుర్కొనేందుకు పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పోటీ ప్రపంచంలో విజయంకోసం వారి వ్యక్తిత్వాలను రూపొందించడంలో ఆచరణాత్మక అధ్యాపాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఇంగ్లీష్ విభాగాదిపతి డాక్టర్ షమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాతాకు విశేష పూజలు



బద్వేలు అర్బన్ ఆగస్టు 22 ప్రభాతవార్త :

శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజారావు మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి వేద పండితులు సుబ్బనర్సయ్య, సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వాసవి మాత అమ్మవారికి 3, గ్రాములు బంగారు సహకరించిన శాశ్వత ఉభయదారులతో శ్రీ వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం, పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది, పలువురు భక్తులు వాసవి మాత అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు, భక్కాదులందరికి కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ శ్రావణమాసం చాలా ప్రీతికరమైన మాసమని ఈ మాసంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో కనుల పండగగా అభిషేకం. కుంకుమార్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు, ప్రజలందరికీ వాసవి మాత ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు, అనంతరం వాసవి మాత అమ్మవారికి చేపట్టిన ప్రత్యేక అలంకారం పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షులు మాలేపాటి వెంకటేశ్వరరావు, యాదాల్ల కృష్ణమూర్తి, చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, దర్శి సుబ్బరాజా, చలపటి రవికుమార్, జాయింట్ సెక్రటరీ సగల గోవిందస్వామి, బెస్తమల్ల సునీల్ కుమార్, సగల రాధా కృష్ణమూర్తి, దిండుకుర్తి సుబ్బరాయుడు, జాయింట్ ట్రెజరర్ చిన్ని లక్ష్మీనారాయణ ప్రసాద్, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, తోపాటు మాజీ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం తో పాటు పలువురు కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు

## దారి విషయమై దాడిముగ్గురికి గాయాలు

మదనపల్లెక్రైమ్, ఆగష్టు 22 ప్రభాతవార్త.





దారి విషయమై జరిగిన ఘర్షణలో ముగ్గురు గాయపడిన సంఘటన శుక్రవారం నిమ్మనపల్లి మండలంలో చోటుచేసుకుంది. నిమ్మనపల్లి మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి(40) వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాసులురెడ్డికి, అదే ఊరికి చెందిన వెంకటరమణారెడ్డి, ఉదయశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డిల మధ్య కొంతకాలంగా దారి వివాదం కొనసాగుతోంది. దీంతో ఇరువర్గాల మధ్య కక్షలు ఏర్పడ్డాయి. అయితే వీరంతా కలిసి శుక్రవారం రాత్రి శ్రీనివాసులురెడ్డితో ఘర్షణపడి, మూకుమ్మడిగా కర్రలతో దాడిచేశారు. అడ్డొచ్చిన శ్రీనివాసులురెడ్డి భార్య యమున(35), సోదరి సుజాత(41)లపై కూడా దాడి చేశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను స్థానికులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిమ్మనపల్లె పోలీసులు తెలిపారు.